## క్లుప్తంగా

### స్వర్ణగిరిశుడికి తిరుప్పావడ సేవ

భువనగిరి : పట్టణ శివారులోని స్వర్ణగిరి క్షేత్రంలో గల శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో గురువారం స్వామి వారికి తిరుప్పావడ సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి 450కిలోల అన్నప్రసాదం, లడ్డు, వడ, పిండి వంటలను నైవేద్యంగా సమర్పించారు. అంతకు ముందు ఉదయం స్వామి వారికి సుప్రభాత సేవ, తోమాల సేవ, సహస్ర నామార్చన సేవ, నిత్య కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. మధ్యాహ్నం సుమారు 3వేల మంది భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు. సాయంత్రం స్వామి వారి తిరువీధి ఉత్సవ సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

### వంద పనిదినాలు కల్పించాలి

యాదగిరిగుట్ట రూరల్: ఉపాధిహామీ కూలీలకు వంద పనిదినాలు కల్పించాలని అదనపు డీఆర్‌డీవో గుర్రం సురేష్ అన్నారు. మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ఉపాధి హామీ పనుల 15 విడత సామాజిక తనిఖీ ప్రజా వేదికలో గురువారం ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో అసిస్టెంట్ విజిలెన్స్ అధికారి మందాడి ఉపేందర్ రెడ్డి, ఎంపీడీవో నవీన్ కుమార్, వీరమల్లు, విజిలెన్స్ మేనేజర్ ఆదిత్య వర్ధన్, షఫియుద్దీన్, పీఆర్ డీఈ గంటా శ్రీరామ్, ఏఈ పూర్ణచందర్‌రావు, ఎంపీవో చంద్రశేఖర్, నాగరాజు పాల్గొన్నారు.

### ఆపదలో ఉన్న వారిని రక్షించడం అభినందనీయం


గీత కార్మికుడిని సన్మానిస్తున్న అదనపు కలెక్టర్ భాస్కర్ రావు

సంస్థాన్ నారాయణపురం: ఆపదలో ఉన్నవారిని రక్షించడం అభినందనీయమని అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు అన్నారు. మండలంలోని జనగాం గ్రామంలో ఇటీవల తాటి చెట్టుపైనుంచి జారీ ఆపదలో ఉన్న ని కొండూరి చంద్రయ్యను రక్షించిన పలువురు గీత కార్మికులను గురువారం ఆయన సన్మానించారు. అంతకముందు పుట్టపాక గ్రామంలో జాతీయ చేనేత అవార్డులు అందుకున్న గూడ పవన్, గజం నర్మదలను, కొండా లక్ష్మ ణ్‌బాపుజీ అవార్డులు అందుకున్న సామల భాస్కర్, కొలను శంకర్‌లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పద్మశ్రీ అవార్డు గ్రహిత గజం గోవర్ధనా, ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఎం విష్ణుమూర్తి, జిల్లా చేనేత, జౌళీ శాఖ ఏడీ శ్రీనివాస్, ఆర్డీఓ శేఖర్‌రెడ్డి, డీవో రాజేశ్వర్‌రెడ్డి, ఎక్సైజ్ సీఐ బాలజీనాయక్, తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీడీవో ప్రమేద్‌కుమార్, ఎక్సై జ్ ఎస్ఐ శంకర్, ఆర్ఐ జుబ్బేర్ పాల్గొన్నారు.

### కలెక్టర్‌కు వినతి

భువనగిరిటౌన్ : పట్టణంలోని 13వ వార్డు ప్రగతి నగర్ లో సెల్ టవర్ నిర్మించొద్దని కోరుతూ సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో గురువారం కలెక్టర్ హనుమంతరావుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ, యాంపల పాపిరెడ్డి, బంగారి రామస్వామి గౌరీ శంకర్ శ్రీకాంత్ గుర్రాల శ్రీశైలం రాజేశ్వర్, బర్ల వెంకటేష్ పాల్గొన్నారు.

### కురిసిన వర్షం.. రోడ్లన్నీ జలమయం


వంగపల్లిలో జలమయంగా మారిన రోడ్డు

యాదగిరిగుట్ట: పట్టణంలో గురువారం ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. సుమావరు రెండు గంటలపాటు కురిసిన వర్షంతో రోడ్లన్నీ జలమయంగా మారడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు.

యాదగిరిగుట్ట రూరల్ : మండలవ్యాప్తంగా గురువారం సాయంత్రం ఉరుములు, మెరుపులతో కూడిని భారీ వర్షం కురిసింది. సుమారు రెండు గంటలకు పైగా వర్షం కురవడంతో రోడ్లన్నీ జలమయంగా మారాయి. పలు వాగులు పొంగిపొర్లుతున్నాయి.

రాజాపేట : మండలంలోని పలు గ్రామాల్లో గురువారం సాయంత్రం వర్షం కురిసింది. దీంతో రోడ్లన్నీ జలమయంగా మారాయి. మండలంలోని సోమారం గ్రామంలో గురువారం రాత్రి పడడంతో రైతు జెల్ల రాజశేఖర్‌గౌడ్ కు చెందిన లేగదూడ మృతి చెందింది. దీంతో తనకు సుమారు రూ.30 వేల నష్టం జరిగిందని రైతు రాజశేఖర్‌గౌడ్ ఆవేదన వ్యక్తం చేశాడు.

ఆలేరురూరల్ : మండల వ్యాప్తంగా గురువారం భారీ వర్షం కురిసింది. వాగులు పొంగిపోర్లుతుండడంతో పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి.

భూదాన్‌పోచంపల్లి : పోచంపల్లిలో గురువారం సాయంత్రం ఓ మోస్తరు వర్షం కురిసింది. గంట పాటు కురిసిన వర్షానికి రోడ్లనీఉన్నీ జలమయంగా మారాయి. మధ్యాహ్నం అధిక ఉష్ణోగ్రత ఉండడంతో పాటు ఉక్కపోత ఎక్కువై ప్రజలంతా ఉక్కిరిబిక్కిరి అయ్యారు.

**పిడుగులు పడి పాడి గేదెలు మృతి**

భువనగిరి : మండలంలోని తుక్కాపురం గ్రామంలో గురువారం మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు వర్షం కురిసింది. ఈ క్రమంలో పిడుగు పడడంతో రైతు వల్లపు పర్వతాలు బావి దగ్గర కట్టేసిన గేదె మృతి చెందింది. అదేవిధంగా అనంతారం గ్రామంలో పిడుగు పడడంతో రైతు బిట్ల సంజీవ బావి దగ్గర కట్టేసిన పాడి గేదె మృతి చెందింది.

# అలంకారప్రాయంగా నిఘా నేత్రాలు!

- ఆత్మకూర్(ఎం) మండలంలో పని చేయని సీసీ కెమెరాలు
- కేసుల పరిష్కారంలో ఇబ్బందులు
- పట్టించుకోని అధికారులు


ఆత్మకూరు(ఎం)లో నిరుపయోగంగా ఉన్న సీసీ కెమెరాలు

ఆత్మకూరు(ఎం): నేరాల నియంత్రణకు మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో ఏర్పాటు చేసిన నిఘా నేత్రాలు అలంకారప్రాయంగా మారాయి. గతంలో దాతల సహకారం, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంతో పాటు పోతిరెడ్డిపల్లి, పల్లెర్ల, రహీంఖాన్‌పేట, కూరెల్ల గ్రామాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఒక్క మండల కేంద్రంలోనే సుమారు 20 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. మెయిన్ రోడ్డు వద్ద, తిమ్మాపురం క్రాస్ రోడ్డు వద్ద, పల్లెర్ల క్రాస్ రోడ్డు వద్ద, అంగడీ ప్రాంతం వద్ద, పోలీస్ స్టేషన్ సమీపంలో, మహాత్మాగాంధీ సెంటర్ వద్ద సీసీ కెమెరాలు బిగించారు. ఈ కెమెరాలను పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మానిటరింగ్‌కు అనుసంధానించారు. స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మానిటరింగ్ ద్వారా అధికారులు పర్యవేక్షించేవారు. అయితే సీసీ కెమెరాలకు సంబంధించి మరమ్మతులు, నిర్వహణ ఎవరూ పట్టించుకోకపోవడంతో ప్రస్తుతం అవి పనిచేయడం లేదు. పోలీసులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసే సమయంలో చూపినంత ఉత్సాహం ప్రస్తుతం కరువైందని పలువురు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

**పెరుగుతున్న నేరాలు..**

సీసీ కెమెరాలు పనిచేయకపోవడంతో మండలంలో నేరాలు పెరిగిపోతున్నాయి. సీసీ కెమెరాలు పనిచేస్తుంటే చోరీలు, నేరాలను అరికట్టవచ్చని అవి పనిచేయకపోవడంతో చోరీలు చేసి దొరక్కుండా తప్పించుకుంటున్నారని పలువురు వాపోతున్నారు. మండల కేంద్రానికి చెందిన రైతు బొబ్బల ఇంద్రారెడ్డి వ్యవసాయ బావి వద్ద ట్రాక్టర్ ట్రాలీని గత నెల రోజుల క్రితం గుర్తు తెలియని వ్యక్తులు అపహరించుకు పోయారు. రైతు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసి నెల రోజులు దాటిన ఇప్పటి వరకు ఆ కేసును పోలీసులు ఛేధించలేకపోయారు. సీసీ కెమెరాలు పనిచేసి ఉంటే నేరస్తులను వెంటనే పట్టుకునే అవకాశం ఉండేదని పలువురు అభిప్రాయ పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సీసీ కెమెరాలకు మరమ్మతులు చేయించి వినియోగంలోకి తేవాలని పలువురు కోరతున్నారు.

### మరమ్మతులు చేయించాలి



“ మండల కేంద్రంతో పాటు మేజర్ గ్రామ పంచాయతీల్లో గతంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. అవి పనిచేయడం లేదు. . దీంతో నేరాలు పెరిగిపోతున్నాయి. సీసీ కెమెరాలకు మరమ్మతులు చేయించి వాటిని వినియోగంలోకి తీసుకురావాలని కోరుతున్నాం.

– కొరె బీరప్ప, ఆత్మకూరు(ఎం)

### వినియోగంలోకి తీసుకొస్తాం



“ మండల కేంద్రంలో పనిచేయని సీసీ కెమెరాలను గుర్తించి మరమ్మతులు చేయిస్తాం. మరికొన్ని సీసీ కెమెరాలను ఏర్పాటు చేయించడానికి ప్రయత్నం చేస్తున్నాం. సీసీ కెమెరాల ఏర్పాటు చేసుకోవాలని వ్యాపారస్తులకు అవగాహన కల్పిస్తున్నాం.

– హనుమంతు, సీఐ, ఆత్మకూరు(ఎం)

## ‘డబుల్’ ఇళ్లను పంపిణీకి సిద్ధం చేయాలి

- కలెక్టర్ హనుమంతరావు


భూదాన్‌పోచంపల్లి : జిబ్లక్‌పల్లిలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పరిశీలిస్తున్న కలెక్టర్

భూదాన్‌పోచంపల్లి : మౌలిక సదుపాయాలన్నీ కల్పించి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను లబ్ధిదారులకు పంపిణీ చేసేలా సిద్ధంచేయాలని కలెక్టర్ హనుమంతరావు పంచాయతీరాజ్ అధికారులను ఆదేశించారు. గురువారం భూదాన్‌పోచంపల్లి మండలం జిబ్లక్‌పల్లి గ్రామంలో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్, ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించారు. అనంతరం జూలూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించారు. విద్యార్థులకు వండిపెడుతున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, విద్యార్థులకు స్వయంగా అన్నాన్ని వడ్డించారు. పదో తరగతిలో జూలూరు విద్యార్థులు మంచి మార్కులు సాధిస్తే సైకిళ్లు ఇస్తామన్నారు. తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి భూభారతిలో దరఖాస్తులను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రాపర్తి భాస్కర్, డిప్యూటీ తహసిల్దార్ నాగేశ్వర్‌రావు, ఆర్ఐ గుత్తా వెంకట్‌రెడ్డి, ఎంఈఓ పి.ప్రభాకర్, హౌసింగ్ ఏఈ శివాజీ, పగడాల నర్సింహ, ఆర్ల శంకర్, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### వైద్యులు రోగులకు అందుబాటులో ఉండాలి

బీబీనగర్ : వైద్యులు రోగులకు అందుబాటులో ఉండాలని కలెక్టర్ హనుమంతురావు అన్నారు. మండలంలోని రాఘవాపురం గ్రామంలోని పల్లె దావఖానాను గురువారం ఆయన ఆకస్మీకంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది హాజరు రిజిష్టర్‌ను పరిశీలించారు. అనంతరం గ్రామంలోని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు నిర్మాణాలు చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు.

### 14న సబ్‌జూనియర్ కబడ్డీ సెలక్షన్స్

ఆలేరు: ఈ నెల 14న ఆలేరులో 35వ సబ్ జూనియర్ కబడ్డీ క్రీడాకారుల సెలక్షన్స్ నిర్వహించనున్నట్లు జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పూల నాగయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 30.11.2009 తర్వాత జన్మించి 55కిలో బరువు ఉన్న 16 ఏళ్లలోపు బాలబాలికలు ఈ సెలక్షన్స్‌లో పాల్గొనవచ్చని పేర్కొన్నారు. పట్టణంలోని ఫ్రెండ్స్ క్లబ్ ఆవరణలో జరిగే సెలక్షన్స్‌కు టెన్త్ మెమో, ఆధార్‌కార్డు, బర్త్ సర్టిఫికెట్లతో యాదాదిభువనగిరి జిల్లాకు చెందిన క్రీడాకారులు హాజరు కావాలని సూచించారు. పూర్తి వివరాలకు సెల్ : 9848387964, 91822632738 నంబర్లను సంప్రదించాలని కోరారు.

## గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం : ప్రభుత్వ విప్


సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

ఆలేరురూరల్ : గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. గురువారం మండలంలోని శ్రీనివాస్‌పురం, శివలాల్ తండా, మందనపల్లి, టంగుటూరు, శారాజీపేట, శర్బనాపురం, రాఘవాపురం గ్రామాల్లో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో చేపట్టిన సీసీ రోడ్ల పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అర్హులందరికీ విడతల వారీగా ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలతో ప్రజలు సంతృప్తిగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి, కాంద్రాజు వెంకటేశ్వరరాజు, ఎంఎ ఎజాజ్, గంధమల్ల అశోక్, గాజుల వెంకటేష్, ప్రశాంత్, తుంగ కుమార్, బుగ్గ నవీన్ సురేష్, నీలం పద్మ, వనజారెడ్డి, దీప, చౌడబోయిన మహేష్, కెతావత్ నరేష్, నోములు వెంకటేష్, మద్దూరి ఐలయ్య, కంతి నాగరాజు, బుగ్గ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

**విద్యాభివృద్ధికి అధిక ప్రాధాన్యం**

బొమ్మలరామారం : విద్యాభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలోని జెడ్పీ హైస్కూల్ ప్రహరీ నిర్మాణానికి గురువారం ఆయన శంకుస్థాపన చేశారు. కాంగ్రెస్ ప్రజా పాలనలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మల్లేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీరాములు నాయక్, మాజీ ఎంపీటీసీ శ్రీహరి నాయక్, సునీత, వెంకటేష్, తునికి మహేష్, రామిడి జంగారెడ్డి, రాజు నాయక్, బాబు,వెంకటేష్ నాయక్, శ్రీనివాస్ గౌడ్, పట్టాభి సీతరామ్ రెడ్డి, కృష్ణారెడ్డి, పవన్, శ్రీనిజ పాల్గొన్నారు.

## అధికారులు సమన్వయంతో పనిచేయాలి

- ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి


మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్ రెడ్డి

భూదాన్‌పోచంపల్లి : అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజా సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలు గుర్తించి నివేదిక అందిస్తే అందుకు తగిన నిధులు మంజూరు చేయిస్తానన్నారు. గ్రామాల్లో వీధిదీపాలు, తాగునీరు సమస్యలు లేకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీడీఓ భాస్కర్, మున్సిపల్ కమీషనర్ అంజన్‌రెడ్డి, ఎంపీఓ మాజీద్, ఆయాశాఖల అధికారులు పాల్గొన్నారు.

**పరిహారం పెంచి ఇవ్వాలని వినతి..**

పిలాయిపల్లి, జగత్‌పల్లి, కనుముకుల గ్రామాలకు చెందిన రైతులు పలువురు రైతులు గౌరెల్లి, భద్రాచలం జాతీయ రహదారిలో భూములు కోల్పోతున్న వారికి పరిహారం పెంచి ఇవ్వాలని కోరుతూ ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వం మార్కెట్ రేట్ ప్రకారం ఎకరానికి రూ.24లక్షలు పరిహారం ఇస్తామని చెబుతుందని.. బహిరంగ మార్కెట్‌లో ఎకరా భూమి కోటి రూపాయలు పలుకుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఎమ్మెల్యే స్పందిస్తూ సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానన్నారు.

### మొక్కలు నాటాలి

చౌటుప్పల్ : వన మహోత్సవంలో కార్యక్రమంలో భాగంగా ప్రతిఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని మున్సిపల్ కమిషనర్ గుత్తా వెంకట్రామ్‌రెడ్డి అన్నారు. పట్టణ కేంద్రంలోని ఊర చెరువు కట్టపై గురువారం మొక్కలు నాటారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ అంజయ్య, ఆర్‌ఓ శ్రీధర్‌రెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ హనుమాన్‌ప్రసాద్, పర్యావరణ ఇంజనీర్ రేణుకుమార్, ట్రినిటీ స్కూల్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### మాజీ సైనికుడు కృష్ణారెడ్డి విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ


విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే సామేల్

మోత్కూరు : మున్సిపాలిటీ పరిధిలోని కొండగడప గ్రామస్తుడు, భారత కాన్సులేట్ జనరల్ కొప్పుల శ్రీకర్‌రెడ్డి తండ్రి మాజీ సైనికుడు కొప్పుల కృష్ణారెడ్డి విగ్రహ ఏర్పాటుకు గురువారం ఎమ్మెల్యే మందుల సామేలు భూమి పూజ చేశారు. కార్యక్రమంలో కొప్పుల శ్రీధర్‌రెడ్డి, రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ జి.లక్ష్మీనర్సింహ రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బి.వెంకటయ్య, మాజీ ఎంపీటీసీ ఎర్రవెల్లి పద్మనర్సయ్య, లెంకల వేణు, అఖిలపక్షం నాయకులు అంబటి విజయ్‌కుమార్, వీరస్వామి, తొంట తిరుపతయ్య, నర్సయ్య, నర్సయ్య పాల్గొన్నారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలి


ధర్నా చేస్తున్న ఏబీవీపీ నాయకులు, విద్యార్థులు

భువనగిరి : పెండింగ్‌లో స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలని ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి మాచర్ల రాంబాబు అన్నారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్ షిప్‌లను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఏబీవీపీ ఆధ్వర్యంలో గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సకాలంలో ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను విడుదల చేయకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పటికైనా పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్ షిప్‌లను వెంటనే విడుదల చేయాలని లేని పక్షంలో మంత్రులను ఎక్కడికక్కడ అడ్డుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏబీవీపీ ఉమ్మడి నల్లగొండ జిల్లా కన్వీనర్ సుర్వి మణికంఠగౌడ్, జిల్లా కన్వీనర్ జూపల్లి దీపిక, అరవింద్,సాయి, నితీన్, పవన్ నీలకంఠ, మనిచరణ్, హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు దేశ భవిష్యత్ నిర్మాతలు


మాట్లాడుతున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

రామన్నపేట : ఉపాధ్యాయులు దేశ భవిష్యత్ నిర్మాతలు అని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. ఇటీవల ఉద్యోగ విరమణ పొందిన పీఆర్ఎస్ఈ సిరిగిరెడ్డి సంజీవరెడ్డితో పాటు మండలానికి చెందిన 20మంది ఉపాధ్యాయులను గురువారం రామన్నపేట లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల బలోపేతానికి సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. లయన్స్‌క్లబ్ అందిస్తున్న సేవలను అభినందించారు. అనంతరం కృత్రిమ మేధస్సుతో సుస్థిర వ్యవసాయం అనే అంశంపై అవగాహన సదస్సును నిర్వహించారు. తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం రిటైర్డ్ ప్రొఫెసర్ జెల్ల సత్యనారయణ ఆధునిక వ్యవసాయ పద్ధతులు, ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్‌చైర్మెన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నంద్యాల భిక్షంరెడ్డి, గంగుల వెంకటరాజిరెడ్డి లయన్స్ ప్రతినిధులు రేపాల మదన్‌మోహన్, బి.రవిందర్‌రావు, ఎం.యాదగిరి, ఇంద్రసేనారెడ్డి క్లబ్ అధ్యక్షుడు బోయ గాలయ్య, కార్యదర్శి పి.భాస్కర్ రావు, కోశాధికారి ఎండీ ఉస్మాన్‌మహ్మద్ యాపాల కృష్ణారెడ్డి, తాటికొండ సూర్యనారాయణ, నూల సిద్దప్ప, బోగోజు గోవర్ధనాచారి, బొడ్డు వెంకటేశం, గుత్తా నర్సిరెడ్డి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### కొండగడపను పంచాయతీగా ఏర్పాటు చేయాలని వినతి

మోత్కూరు: మున్సిపాలిటీ పరిధిలోని కొండగడప గ్రామాన్ని గ్రామ పంచాయతీగా ఏర్పాటు చే యాలని కోరుతూ అఖిలపక్షం నాయకులు గురువారం ఎమ్మెల్యే మందుల సామేల్‌కు విన తి పత్రం అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు ఎర్రవెల్లి పద్మనర్సయ్య, లెంకల వేణు, నాయకులు అంబటి విజయ్‌కుమార్, కస్తూరి వీరస్వామి, తొంట తిరుపయ్య, చెరుకు నర్సయ్య, అంబటి నర్సయ్య పాల్గొన్నారు.

### విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలి


మాట్లాడుతున్న డీఈఓ సత్యనారాయణ

వలిగొండ : విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని డీఈఓ సత్యనారాయణ కోరారు. గురువారం మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వ్యాయామ విద్య ఉపాధ్యాయులతో నిర్వహించిన కాంప్లెక్స్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సుంకోజు భాస్కర్, ఉపాధ్యాయులు ఇమ్రాన్, గోపాల్, మహేష్, స్వామిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

### నీటి సమస్య పరిష్కరించాలి

వలిగొండ : మండల కేంద్రంలో తాగునీటి సమస్య పరిష్కరించాలని బీజేపీ మండల అధ్యక్షుడు బోళ్ల సుదర్శన్ అన్నారు. పలువురు బీజేపీ నాయకులతో కలిసి గురువారం ఎంపీడీఓ జలంధర్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బచ్చు శ్రీనివాస్, దోగిపర్తి సంతోష్, నాగరాజు, దయాకర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

రాజాపేట : మండలంలోని పుట్టగూడెం గ్రామం ప్రాథమిక పాఠశాలకు చెందిన 4వ తరగతి విద్యార్థులకు గురువారం కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా చైర్మన్ మాడోతు రాంజీనాయక్ చౌహాన్ నవోదయ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### ఆర్థికసాయం అందజేత

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని ఇంద్రియాల గ్రామ మాజీ సర్పంచ్ మొగిలిపాక ఎల్లయ్య సతీమణి లక్ష్మమ్మ మృతిచెందింది. మాజీ సర్పంచ్ బండి కృష్ణగౌడ్ గురువారం లక్ష్మమ్మ మృతదేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం బండి దయాకర్ చారిటబుల్ ట్రస్ట్ తరఫున రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్‌కమిటీ డైరెక్టర్ మాధవరెడ్డి, మాజీ ఎంపీటీసీలు యాదగిరి, సంతోష్, యాదగిరి, అశోక్, శివప్రసాద్, లింగస్వామి, రమేశ్, భాస్కర్, సత్తయ్య పాల్గొన్నారు.

### గురుకుల పాఠశాల తనిఖీ

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని బాలికల గురుకుల పాఠశాలను అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు గురువారం ఆకస్మీకంగా తనిఖీ చేశారు. ఉపాధ్యాయుల హాజరు రిజిష్టర్‌ను పరిశీలించారు. విద్యార్థునులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో అందుబాటులో లేని ఇన్‌చార్జ్ ప్రిన్సిపల్‌కు నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు.

### విజ్ఞాన్‌లో హ్యాక్ వైబ్ ప్రారంభం



మాట్లాడుతున్న ప్రిన్సిపల్ దినేశ్

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని దేశ్‌ముఖిలోని విజ్ఞాన్ యూనివర్సిటీలో గురువారం హ్యాక్ వైబ్ –2025 హ్యాకథాన్ కార్యక్రమాన్ని గురువారం కళాశాల సీఈఓ బోయపాటి శ్రవన్, ప్రిన్సిపల్ ఎస్. దినేశ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ ప్రతి ఒక్కరూ ఏఐ ఆధారిత అప్లికేషన్స్‌పై పట్టు సాధించాలన్నారు. అంతేకాక స్టార్టప్ కంపెనీలు కూడా హ్యాక్‌థాన్ నుంచే మొదలవ్వాలని తెలిపారు. కార్యక్రమంలో డీన్స్, హెచ్ఓడీలు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

### యాదగిరిగుట్టలో తగ్గిన భక్తుల రద్దీ


భక్తులు లేక వెలవెలబోతున్న ఆలయ పరిసరాలు

యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో గురువారం భక్తుల రద్దీ తగ్గింది. వర్షాలు కురుస్తుండడంతో భక్తులు రాక ఆలయ పరిసరాలు నిర్మానుష్యంగా మారాయి. కొంతమంది భక్తులు వర్షానికి గొడుగులు పట్టుకుని దర్శనానికి వచ్చారు. స్వామి వారి దర్శనానికి 20 నిమిషాలు మాత్రమే పట్టింది. వివిధ పూజలతో శ్రీస్వామి వారికి నిత్యాదాయం రూ.12,78,712 వచ్చినట్లు అధికారులు వెల్లడించారు.

### చదువులో అసమానతలు ఉండొద్దు : మాజీ ఎమ్మెల్సీ


విద్యార్థులకు యూనిఫాం అందజేస్తున్న మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, దాతలు

రామన్నపేట : చదువులో అసమానతలు ఉండొద్దని మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. మండలంలోని సిరిపురం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు గురువారం పూర్వవిద్యార్థులు కట్ట దశరథరెడ్డి, బిట్ల సుధాకర్‌రెడ్డి, కందుల మల్లారెడ్డి, జెల్ల సత్యనారాయణ, కట్ట శేఖర్‌రెడ్డి సమకూర్చిన యూనిఫామ్, షూ అందజేశారు. పదవ తరగతిలో మెరిట్ సాధించిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలను అందజేశారు. అనంతరం ఇటీవల ఉద్యోగ విరమణ పొందిన పీఆర్ఎస్ఈ సిరిగిరెడ్డి సంజీవరెడ్డితో పాటు, పాఠశాల ఉపాధ్యాయులను సన్మానించారు. ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకునేందుకు ప్రతిఒక్కరూ నడుం బిగించాలని కోరారు. కార్యక్రమంలో పద్మశ్రీ పురస్కార గ్రహీత డాక్టర్ కూరెళ్ల విఠలాచార్య, బిట్ల సంజీవరెడ్డి, ప్రధానోపాధ్యాయుడు పురుషోత్తంరెడ్డి, గ్రామపెద్దలు మేక అశోక్‌రెడ్డి, సిరిగిరెడ్డి మల్లారెడ్డి, పున్న రామలింగం, రమణవిశ్వం, అప్పం రామేశ్వరం, అప్పం లక్ష్మీనర్సు, బడుగు రమేష్, అంబటి రవిందర్‌రెడ్డి, ఏళ్ల సంజీవరెడ్డి, నర్సిరెడ్డి, బండ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణ పోరాట చరిత్రను వక్రీకరిస్తున్న బీజేపీ


గుట్టలో గోదా యాదగిరి స్థూపానికి నివాళులర్పిస్తున్న నాయకులు

యాదగిరిగుట్ట: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను బీజేపీ వక్రీకరిస్తుందని సీపీఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు గోద శ్రీరాములు అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా గురువారం యాదగిరిగుట్ట పట్టణంలో గోద యాదగిరి స్థూపానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సెప్టెంబర్ 17ను తెలంగాణ విలీన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ, బండి జంగమ్మ, పేరబోయిన మహేందర్, మండల కార్యదర్శి కల్లెపల్లి మహేందర్, పట్టణ కార్యదర్శి బబ్బూరి శ్రీధర్, నాయకులు పేరబోయిన పెంటయ్య, పేరబోయిన బంగారు, గోరేటి రాములు, ఆరె పుష్ప, మూనుకుంట్ల నర్సమ్మ, కోకల రవీందర్, అనంతుల నర్సింహ, ముక్కెర్ల పెంటయ్య, కంబాల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

### మాజీ సర్పంచ్ తిరుపతి రెడ్డికి నివాళి

మోత్కూరు : మండలం అనాజీపురం గ్రామ మాజీ సర్పంచ్ గోరుపల్లి తిరుపతిరెడ్డి (85) అనారోగ్యంతో మృతి చెందారు. ఎమ్మెల్యే మందుల సామేలు గురువారం తిరుపతి రెడ్డి మృత దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదేవిధంగా బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి, ఏపీఐడీసీ మాజీ డైరెక్టర్ కంచర్ల యాదగిరిరెడ్డి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ డాక్టర్ గుర్రం లక్ష్మీనర్సింహ్మారెడ్డి, మాజీ జెడ్పీటీసీ చింతల వరలక్ష్మీవిజయ భాస్కర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ రచ్చ కల్పన, మదర్ డెయిరీ డైరెక్టర్ రచ్చ లక్ష్మీనర్సింహ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు మేఘారెడ్డి, యాకూబ్‌రెడ్డి, మంద రామకృష్ణారెడ్డి నాయకులు పేలపూడి సత్యనారాయణ, రాచకొండ బాలరాజు తదితరులు నివాళులర్పించారు.

### దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలి


మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ వీరా రెడ్డి

అడ్డగూడూరు : రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి అన్నారు. గురువారం తహసీల్దార్ కార్యాలయాన్ని ఆయన ఆకస్మీకంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ నర్సింహారావు, ఎంఆర్ఐ రాజేష్, సిబ్బంది ఉన్నారు.

### ఉపకార వేతనాలు అందజేత

చౌటుప్పల్ : పదవ తరగతి, ఇంటర్మీడియ ట్ పరీక్షల్లో 95శాతం మార్కులు సాధించిన ది సిటిజన్ కో–ఆపరేటీవ్ బ్యాంక్ షేర్ హోల్డర్ల పిల్లలకు గురువారం బ్యాంకు మేనేజింగ్ డైరెక్టర్ ఎం.నరేంద్రకుమార్, ఉపకార వేతనాలు, ప్రశంస పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ పూర్ణయ్య, కౌశిక్, మహేష్, కళ్యాణి, కృష్ణ పాల్గొన్నారు.

### సభను జయప్రదం చేయాలి

చౌటుప్పల్ : భువనగిరి పట్టణంలో శుక్రవారం నిర్వహించనున్న మాజీ ఎంపీ సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కమిటీ సభ్యుడు పల్లె శేఖర్‌రెడ్డి అన్నారు. గురువారం జరిగిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడా రు. సమావేశంలో మోహన్‌రెడ్డి, శంకర్, వెంకటేష్, రాములు, పాండు, అంజయ్య పాల్గొన్నారు.

### నీర్నెముల మాజీ సర్పంచ్ నోముల మారయ్య మృతి


మారయ్య (ఫైల్)

రామన్నపేట : మండలంలోని నీర్నెముల మాజీ సర్పంచ్ నోముల మారయ్య(70) గురువా రం అనారోగ్యంతో మృతి చెందారు. ఆయనకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. ఆయన మృతదేహానికి ఎమ్మెల్యే వేముల వీరేశం, మాజీ ఎమ్మె ల్యే చిరుమర్తి లింగయ్య, టీపీసీసీ ఉపాధ్యక్షుడు కొండేటి మల్లయ్య నాయకులు నివాళులర్పించారు.

### చాకలి ఐలమ్మకు నివాళి

అడ్డగూడూరు : మండలంలోని లక్ష్మీదేవికాల్వలో సీపీఎం గ్రామ శాఖ అధ్వర్యంలో గురువారం చాకలి ఐలమ్మ వర్ధంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చాకలి ఐలమ్మ ముని మనవళ్లు మధు,దుర్గ ప్రసాద్, రజక సంఘం రాష్ట్ర నాయకుడు అక్కినపల్లి నర్సయ్య, అనిల్ కుమార్, వల్లంభట్ల శ్రీనివాస రావు, నర్సింహాస్వామి , సోమల్లు , నర్సయ్య , యాదిగిరి ,యాకుబ్ , నాగయ్య పాల్గొన్నారు.